www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -87 శనివారం 11 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## జరగబోయే కురుక్షేత్రంలో

# గెలిచేది మేమే



### మధిర సభలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగవు: సీఎం రేవంత్

2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయని సీఎం జోస్యం

అప్పటికీ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు పెరుగుతాయని వెల్లడి

పార్లమెంట్ స్థానాలు 17 నుంచి 25కు పెరుగుతాయని వివరణ

కన్నెపల్లి పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తే గ్రామాలు కొట్టుకుపోతాయని వెల్లడి

మధిర రైతు ఆశీర్వాద సభలో భరోసా నిధులు విడుదల

**ఖమ్మం,,జులై 10(ప్రజావినికిడి):** ఖమ్మం జిల్లాలో జరిగిన రైతు ఆశీర్వాద సభ కాస్తా..ఎన్నికల ప్రచార సభగా మారింది. రాహుల్‌ను ప్రధానిని చయేయడమే తమ లక్ష్యమని సిఎం రేంవత్ రెడ్డి ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 20 పార్లమెంట్ సీట్లు గెలిపించాలని, దీంతో రాహుల్‌ను ప్రధానిని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారమని కూడా రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని చెప్పారు. అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 182కి.. లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కి పెరుగుతాయని చెప్పారు.**మిగతాది** 2లో...

## పండించిన ప్రతి గింజను

# కొంటున్నాం



గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు

రైతు ఆశీర్వాద సభలో డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం,,జులై 10(ప్రజావినికిడి):** తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని**మిగతాది** 2లో...



## రాష్ట్రానికి కాంగ్రెస్

# జలద్రోహం

**హైదరాబాద్ ,జులై 10.(ప్రజావినికిడి):** నీళ్లు ఉండి కూడా ఎత్తిపోయకుండా, రిజర్వాయర్లు నింపకుండా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి తెలంగాకు శాపంగా, ఆంధ్రప్రదేశ్‌కు వరంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కన్నెపల్లి నుండి నీళు ్ళ లిఫ్ట్ చేయని చేతగానితనాన్ని అబద్ధాలతో కవర్ చేసుకోవాలని చూడటం హీనమైన చర్య గా అభిప్రాయపడ్డారు.**మిగతాది** 2లో...

# సద్దుమణిగిన మధ్యప్రాచ్యం

టెహ్రాన్‌కు ఖతార్ ప్రతినిధులుచర్చలకు వాషింగ్టన్ కట్టుబడి ఉంది

సాంకేతిక అంశాలపై భేటీ : అమెరికా

ఇరాన్‌తో చర్చలు జరపాలంటున్న మిడిల్ ఈస్ట్ దేశాలు

**టెహ్రాన్ :** అమెరికా, ఇరాన్‌ల మధ్య రెండు రోజుల పాటు జరిగిన తీవ్ర దాడుల అనంతరం మధ్యప్రాచ్యంలో తుపాకుల మోత ఆగిపోయింది. దౌత్య సంబంధాలను తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నంలో భాగంగా ఖతార్ ప్రతినిధులు టెహ్రాన్‌కు వెళ్లినట్టు సమాచారం. టెహ్రాన్‌తో చర్చలకు వాషింగ్టన్**మిగతాది** 2లో...



## సోషల్ మీడియా దుర్వినియోగంపై

# ఉక్కుపాదం..

సమాజానికి నష్టం కలిగించేలా తయారైన రోగం

అసత్యాలతో రాజకీయ బురదజల్లుతున్న ప్రచారం

ఆధునిక ఫోరెన్సిక్ టూల్స్ సమకూర్చే ఆలోచన

ప్రపంచ వ్యాప్తంగా కఠిన చర్యలు అమలుపై అధ్యయనం

కేబినేట్ నిర్ణాయాలను వివరించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,,జులై 10(ప్రజావినికిడి):** సోషల్ మీడియా వల్ల సమాజానికి ఉపయోగంతో పాటు తీవ్ర నష్టం కలిగించే 'రోగంగా' మారుతోందని ఎపి కేబినెట్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేబినేట్ వివరాలనురాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కె. పార్థసారథి తెలిపారు.**మిగతాది** 2లో...



## బెంచ్‌పైకి కాగితాలు విసిరి..

### సుప్రీంకోర్టులో పిటిషనర్ వీరంగం...

సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తీవ్ర గందరగోళం

న్యాయమూర్తులపైకి కేసు పత్రాలు విసిరికొట్టిన వ్యక్తి

అదుపులోకి తీసుకుని బయటకు పంపిన భద్రతా సిబ్బంది



**,జులై 10.(ప్రజావినికిడి):** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో శుక్రవారం నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒక కేసు విచారణ సందర్భంగా పిటిషనర్ హద్దులు మీరు ప్రవర్తించాడు. న్యాయమూర్తులపై దూషణలకు దిగడమే కాకుండా, కేసు **మిగతాది** 2లో...



## తెలంగాణ జనసేనలో జోష్..

### పవన్ సమక్షంలో పార్టీలోకి భారీగా చేరికలు

పార్టీలో చేరిన తెలంగాణ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ రవీందర్

**హైదరాబాద్ ,జులై 10.(ప్రజావినికిడి):** తెలంగాణలో పార్టీ బలోపేతం దిశగా జనసేన పార్టీ కీలక అడుగులు వేస్తోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రాజకీయ, విద్య, కార్మిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు జనసేన పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

జనసేనలో చేరిన వారిలో తెలంగాణ యూనివర్సిటీ మాజీ వైస్-ఛాన్సలర్, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డి. రవీందర్ ముఖ్యులు**మిగతాది** 2లో...

# అక్కరాజ్యం చూపిస్తా

మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ

గిరిజనుల సమస్యలై ఢిల్లీ దాకా కొట్లాడుతాం

పాంచజన్యంతో ముందుకు వెళతామన్న కవితక్క

**భద్రాద్రి కొత్తగూడెం,,జులై 10(ప్రజావినికిడి):** ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేనను గెలిపిస్తే.. రైతును రాజును చేసి చూపిస్తానని ప్రజలకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ వేయిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళల కోసం ఒక ప్రత్యేకమైన వినూత్న ఆలోచనను చేశానని చెప్పారు.**మిగతాది** 2లో...



## తెలంగాణే మొదటి ప్రాధాన్యం..

### ఆ తర్వాతే పార్టీ : ఈటల

కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్ని తప్పుబట్టడం సరికాదు: ఈటల

ప్రభుత్వం వెంటనే మోటార్లు ఆన్ చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్

**హైదరాబాద్ ,జులై 10(ప్రజావినికిడి):** ప్రజల ప్రయోజనాల విషయంలో తనకు తెలంగాణే మొదటి ప్రాధాన్యమని, ఆ తర్వాతే పార్టీ, వ్యక్తిగత అంశాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. తాను ఎవరో చెప్పినట్లు మాట్లాడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన..**మిగతా**2లో...



# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి..

## ఆర్టీసీ,రవాణా అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ వినతి..





**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ శుక్రవారం జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ,రవాణా అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు,డిపో మేనేజర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. హుస్నాబాద్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి సునీతాదేవీ లకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు
వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బస్ భవన్ లో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ఛైర్మెన్ వై.నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ...
రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారని,తెలంగాణ లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన ప్రభుత్వం పరిమిత సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం,ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ పేరుకే 1/3 కానీ జర్నలిస్టుల నుంచి 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు.వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు ప్రయాణ చార్జీలు భారమవుతుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా(తెలంగాణ ఎర్త్ వైడ్) ఉచిత ప్రయాణం, ఇతర రాష్ట్రాలకు 1/3 రాయితీ సదుపాయం కల్పించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రీజినల్ మేనేజర్ వి.శ్రీదేవి ని (ఎం జి బి ఎస్) కలిసి ఫ్రీ బస్ పాస్ కు సంబంధించిన వినతి పత్రాన్ని టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అశోక్ గౌడ్ పొట్లపల్లి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు
సానెం శ్రీనివాస్ గౌడ్,ఎల్బీనగర్ కోశాధికారి నంబి పర్వతాలు, సభ్యుడు మాధగోని రామకృష్ణ గౌడ్ లుఇచ్చి,సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామారావు, పద్మనాభరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వి. రవికుమార్, నాయకులు ఆర్. శ్రీనివాస్ గౌడ్,ఎం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీవీ రాజుకు డాక్టరేట్ పట్టా



**అంబర్ పేట్, (ప్రజావినికిడి):**



మీడియా రంగంలో వుంటూ..ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా పని చేసినందుకు దాదాపు 20 సంవత్సరాల నుండి సమాజిక సేవ కార్యక్రమాల్లో చురుకుగా రానిస్తూ..ఆయా సమస్యలతో ఇబ్బందులు పడిన కొన్ని వందల భాధిత మహిళల కుటుంబాలకు అండగా నిలిచి వారికి న్యాయం చేసినందుకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసినందుకు తెలంగాణ హైదరాబాద్ అంబర్ పేటకు చెందిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఫౌండర్,జాతీయ చైర్మన్ బిరుదరాజు వెంకటేశ్వర్ రాజుకి యునైటెడ్ అమెరికా యూనివర్సిటీ యాజమాన్యం, ప్రమోషన్ టీం గుర్తించి పాండిచ్చేరిలో లీడర్ షిప్, ఎక్సలెన్స్ అవార్డుల వేడుకలో యూనివర్సిటీ ఫౌండర్ డాక్టర్ కె వెంకటేశన్ గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ ను ప్రధానం చేసి మెడిల్ ను బహుకరించారు.గౌరవ డాక్టరేట్ ను పొందిన బీవీ రాజు మాట్లాడుతూ..యూనివర్సిటీ ఫౌండర్ మాజీ సివిల్ జడ్జి తమిళనాడు వెంకటేషన్, యూఏఈ జాయింట్ డైరెక్టర్ గౌని నర్సింహాగౌడ్, ప్రమోషన్ టీంకు ధన్యవాదాలు తెలుపారు.గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ పొందినందుకు ఎంతో సంతోషంగా వుందని,తనని గౌరవిస్తూ... సమాజంలో భాధిత మహిళలకు అండగా ఉంటు.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న దిశ ప్రొటెక్షన్ సభ్యులకు,తన వెన్నంటే వుంటూ తనను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న దిశ ప్రొటెక్షన్ ట్రస్ట్ సభ్యులకు బిరుదరాజు వెంకటేశ్వర్ రాజు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే బలం..

## ఎస్ఐఆర్‌లో అందరూ పాల్గొనాలి..నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**అపోహలకు తావులేదు.. ఎస్ఐఆర్‌కు ప్రజలు పూర్తి సహకారం అందించాలి**

**న్యూ సిటీ, క్రిస్టియన్ కాలనీల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర నాయకులు**






**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**షాద్ నగర్ పట్టణంలోని న్యూసిటీ కాలనీ,క్రిస్టియన్ కాలనీలలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు)తో మాట్లాడి,ఓటరు నమోదు ఫారాలు నింపుతున్న ప్రజలతో వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ(ఎస్ఐఆర్)ఎన్నికల సంఘం చేపడుతున్న సాధారణ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అని తెలిపారు.ద్వంద్వ ఓటర్లు,మరణించిన వారి పేర్లు,ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల సవరణ, తొలగింపు వంటి అంశాలు ఈ ప్రక్రియలో భాగమని చెప్పారు.దీనిపై ప్రజలు ఎలాంటి అపోహాలకు లోనుకాకుండా పూర్తి సహకారం అందించాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని,ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావడంతో పాటు తన వివరాలను సరిచూసుకుని అవసరమైన ఫారాలను సమర్పించాలని సూచించారు. స్థానిక ఉపాధ్యాయులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, విద్యావంతులు, సామాజిక కార్యకర్తలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సంఘానికి సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ కన్వీనర్ శ్రీనివాసాచారి, కౌన్సిలర్ ప్యాట అశోక్,వంశీ కృష్ణ,రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా బేడ బుడగ జంగం అభివృద్ధికి వానరసి స్వామి నిరంతర కృషి

**సొంత నిధులతో బోర్‌వెల్ ఏర్పాటు**

**కమ్యూనిటీ హాల్‌కు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**



సమాజాభివృద్ధికి నాయకత్వం అంటే పదవి మాత్రమే కాదు,సేవా భావం కూడా ఉండాలని నిరూపిస్తూ ఫరూక్‌నగర్ మండల బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షుడు వానరసి స్వామి మరోసారి ఆదర్శంగా నిలిచారు.సంఘం అవసరాలను గుర్తించి,తన సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ వద్ద బోర్‌వెల్ ఏర్పాటు చేయించి ప్రారంభించడం ద్వారా సంఘ సభ్యుల ప్రశంసలు అందుకున్నారు.
ఇప్పటికే షాద్‌నగర్ బేడ బుడగ జంగం సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తన సొంత స్థలాన్ని విరాళంగా అందించగా, ఇప్పుడు ఆ హాల్‌కు అత్యంత అవసరమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పించేందుకు వానరసి స్వామి ముందుకు రావడం విశేషం.బోర్‌వెల్ ఏర్పాటు కావడంతో కమ్యూనిటీ హాల్‌కు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని సంఘ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. వానరసి స్వామి మాట్లాడుతూ,బేడ బుడగ జంగం సంఘం అభివృద్ధి నా బాధ్యతగా భావిస్తున్నాను. సంఘానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎప్పటికీ ముందుంటాను.భవిష్యత్తులో కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ సంఘ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.సంఘ పెద్దలు,నాయకులు,సభ్యులు వానరసి స్వామి సేవాభావాన్ని కొనియాడారు. వ్యక్తిగత నిధులతో బోర్‌వెల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని,ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత మందికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. పదవిని సేవకు వేదికగా మార్చుకుంటూ సంఘ సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు తూర్పాటి వెంకటేష్,వానరసి యాదయ్య,సదుల ఆంజనేయులు,సదుల బాలకృష్ణ,సదుల యాదయ్య, మోటం యాదయ్య,తూర్పాటి దశరథ,సదుల స్వామి,తూర్పాటి మొగులయ్య,సదుల పెట్టయ్య,సదుల ఆనంద్,వానరసి జగన్ తదితర నాయకులు,యువకులు,సంఘ సభ్యులు పాల్గొని వానరసి స్వామిని ఘనంగా అభినందించారు.

# చారిత్రక కట్టడాలు.. చెరగని ఆనవాళ్లు..




**చారిత్రక కోట బురుజులు.. భోజనశాల కలంగిర్ ల పరిశీలన..**

**మక్తగూడ,గూడూరు గ్రామాలలో చారిత్రక కట్టడాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని మక్తగూడ, గూడూరు గ్రామాలలో పురాతన కట్టడాలను పరిశీలించిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు,మక్తగూడ గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా బక్కని నరసింహులు మాట్లాడుతూ, గతంలో ప్రజా అవసరాల రీత్యా నిర్మించిన చారిత్రక కట్టడాలు, కాలువలపై నిర్మించిన కళంగీర్లు నేడు అభివృద్ధి పేరిట భూ బకాసురుల కబంధహస్తాల్లో కనుమరుగుతున్న వైనం పట్ల విచారం వ్యక్తం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను షాద్ నగర్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూన సమయంలో వాటర్ షెడ్ పథకం కింద ఫిరంగినాల,ఎంటేరు వాగులపై చెక్



డ్యామ్ ల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని నేడు ప్రకృతి వనరులపై రియల్ ఎస్టేట్, అభివృద్ధి పేరిట కనుమరుగవుతున్న చారిత్రక సంపదపై ఇటు రెవెన్యూ శాఖ,పునరావస్తు శాఖల అధికారులు.అలాగే ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఎవరైతే చారిత్రక ఆనవాళ్లను కనుమరుగు చేస్తున్నారో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారసత్వ కట్టడాలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మక్తగూడ గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు,ఉప సర్పంచ్ రాములు,మాజీ ఎంపీటీసీ దర్శన్,రాజు,బాలయ్య గౌడ్, రాములు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలి..

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి..

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**



రంగారెడ్డి జిల్లాలో (ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత ఎన్నికల నమోదు అధికారులు,సహాయ ఎన్నికల నమోదు అధికారులు ( ఏఈఆర్ఓ,స్), జోనల్ కమిషనర్లు మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిపై జోనల్ కమిషనర్లు, ఈఆర్ఓలు,ఏఈఆర్ఓలు,ఎన్నికల విభాగం అధికారులు అలాగే ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు సేకరించిన సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో డిజిటలైజ్ చేయాలని సూచించారు.ప్రతి దరఖాస్తును నిబంధనలు, మార్గదర్శకాల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పూర్తి స్థాయిలో సమాచార సేకరణ చేపట్టి,సేకరించిన వివరాలను వెంటనే డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు.డిజిటలైజేషన్ ప్రక్రియ జిల్లాలో సోమవారం నాటికి కనీసం 60 శాతం పురోగతి సాధించేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి, ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డేటా నమోదు సమయంలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఎలాంటి సాంకేతిక లేదా సమాచార లోపాలు లేకుండా అత్యంత జాగ్రత్తతో ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత గడువులోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ˊమావేశంలో జోనల్ కమిషనర్లు,ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు,ఎన్నికల విభాగం అధికారులు,తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఫరుక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ ముచ్చనిగూడ తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్మణ్ నాయక్,భూపాల్ యాదవ్, తులసిరామ్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు బసప్ప,దేవునిపల్లి సర్పంచ్ మల్లేష్,ప్రవీణ్, బాలు నాయక్,మోహన్ నాయక్,హైదర్ గోరి,భరత్, పుల్లారెడ్డి,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కడియాల కుంట తండాలో (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించిన మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో,కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కడియాల కుంట తండాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ధృవీకరించుకుని (ఎస్ఐఆర్) ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,బీసీ సెల్ అధ్యక్షుడు బసప్ప,దేవునిపల్లి సర్పంచ్ మల్లేష్,ప్రవీణ్,బాలు నాయక్,మోహన్ నాయక్,హైదర్ గోరి,భరత్,పుల్లారెడ్డి,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల సంఘం జన జాగరణ యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు -జులై 28 న ములుగు కి రానున్న యాత్ర**




**వాజేడు,జులై 11,(ప్రజావినికిడి):**ములుగు జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టిఎస్సిపిఎస్ఈయు) ఆధ్వర్యంలో జన జాగరణ యాత్ర గోడ పత్రికను,శుక్రవారం వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర రావు, ప్రధానోపాధ్యాయులు ఆనందరావు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పిఆర్టియు-టిఎస్ బాద్యులు,జన జాగరణ యాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది.ఇరు సంఘాల నాయకులు మాట్లాడుతూ, సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ ని పునరుద్ధరింపచేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల మీదుగా జరుగుతున్న జన జాగరణ యాత్ర జూలై 28 మంగళవారం రోజున సాయంత్రం 5 గంటలకు ములుగు జిల్లాకు చేరుకుంటుంది అని ఈ కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టిఎస్సిపిఎస్ఈయు) ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ రాష్ట్ర కార్యదర్శి గుల్లగట్టు సంజీవ, పిఆర్టియు -టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం,వాజేడు మండల అధ్యక్షులు పోరిక స్వరూప్ సింగ్ ఉద్యోగ ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎల్.ఓ లు ఎక్కడ.?

**సిపిఐ రాష్ట సబ్ కమిటీ సభ్యులు..బొడ్డుపల్లి కృష్ణ..**



**నాగోల్,(ప్రజావినికిడి):**భారత ప్రభుత్వం,దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను,భారత్ ఎన్నికల కమిషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో కూడా సర్ కార్యక్రమాన్ని నియమిత కాల పరిమితితో మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే మేడ్చల్ మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనరేట్ పరిధిలో ఎల్బీనగర్ నియోజకవర్గం లోని వార్డుల వారిగా బూతుల వారీగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిపూర్తి చేయుటకు నియమించినటువంటి బి.ఎల్.ఓ లు అందుబాటులో ఉండట్లేదు,ఉన్నవారికి ఎస్ ఐ ఆర్ పై అవగాహన సరిగ్గా లేదు, ప్రాంతాల్లో ప్రజలే బి.ఎల్.ఓలు ఎక్కడ కూర్చున్నారు.అని వెతుక్కుంటున్నారు.బి.ఎల్.ఓ లు కూర్చున్న కమ్యూనిటీ హాల్ల వద్ద,ఆఫీస్ ల వద్ద వివిధ సంక్షేమ భవనాల వద్ద, కుప్పలు కుప్పలుగా పడి ఉన్న ఇన్సులేటర్ ఫారాలు. ఆకుప్పల్లో వెతుకుతున్న స్థానిక ఓటర్లు. తీసుకున్న ఫారం ఎలా నింపాలో అర్థం కాక నానా ఇబ్బందులు పడుతున్నారు. నిరక్షరాసులు, రెక్కాడితే గాని డొక్కాడని రోజువారి కూలీలు,మధ్యతరగతి ఓటర్లు నేటికీ అందని ఇన్సులేటర్ ఫారాలు,స్థానిక ఓటర్లు కు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న కొంతమంది బిఎల్వోలు,వీరిపై పై అధికారుల కరువైన పర్యవేక్షణ, పై అధికారుల ఇప్పటికైనా వెంటనే స్పందించాలి, ఇన్సులేటర్ల కొంతమందికి కి ఫారాలు ఎలా నింపాలో తెలవక తడబడుతున్నారు నియమించిన బిఎల్వోలపై పర్వేషణ అధికారులు ఎవరో తెలవదు, ఉన్న వాళ్ళ ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలవట్లేదు, ప్రభుత్వం విధించిన గడువు దగ్గర పడుతున్న కొద్దీ ప్రజల్లో టెన్షన్ పెరుగుతా ఉంది ఇప్పటికైనా పై అధికారులు సరైన ప్రచారం చేయాలని ఇంటింటికి తిరిగి ఖచ్చితంగా ఇన్సులేటర్ ఫారాల అద్దివాలని కోరుతున్నాము.

# తహసిల్దార్ ఆఫీస్ లో నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు

**రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చినా ప్రజల పడిగాపులు -సాంకేతిక సమస్యల వల్ల వారానికి పైగా నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు**

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన సాంకేతిక సేవలు -ఫరూక్ నగర్ మండల తాసిల్దార్ నాగయ్య..**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా ఫారుక్ నగర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో సాంకేతిక సమస్యలతో రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.
స్లాట్ బుక్ చేసిన రిజిస్ట్రేషన్ చేసేందుకు సర్వర్ రాకపోవడంతోకొనుగోలుదారులు,
విక్రయదారులు తహసిల్దార్ కార్యాలయం వద్దని పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. సుమారు 15 రోజులుగా సాంకేతిక సమస్యలు తలెత్తుతుండడంతో నిత్యం కార్యాలయం చుట్టూ వచ్చి పోతున్నామని ప్రజలు అంటున్నారు.
సర్వర్ ఎందుకు రావడం లేదని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తుంటే పై స్థాయి నుండి రావడంలేదని చెప్పి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.ఎప్పుడు సర్వర్ వస్తుందో తెలియక ఉదయం 10:30 గంటలకు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి సాయంత్రం 6 గంటల వరకు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక సమస్యను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఉన్న ఆస్తిలో కొంత భాగం విక్రయించి ఇబ్బందులను దూరం చేసుకుందామనుకుంటే సర్వర్ రాకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. వారానికి పైగా రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు మొక్కుబడిగా సాగుతున్నప్పటికీ అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందని అంటున్నారు.
సాంకేతిక సమస్యతో ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వస్తుందని ఆలోచన కూడా అధికారులు ఏమాత్రం కనిపించడం లేదని అంటున్నారు.
ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించి సాంకేతిక సమస్యను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



### రాష్ట్రవ్యాప్తంగా సాంకేతిక సమస్య,

**ఫరూక్ నగర్ తాసిల్దార్ నాగయ్య**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాంకేతిక సమస్యలతో సేవలు నిలిచిపోయాయని దాంతోనే రిజిస్ట్రేషన్ సేవలు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఫరూక్ నగర్ తాసిల్దార్ నాగయ్య తెలిపారు.
ప్రతిరోజు సాయంత్రం సమయంలో ఒక గంట మాత్రమే సర్వర్ సేవలు వస్తున్నాయని,
మిగతా సమయాల్లో రావడం లేదని తెలిపారు.ఉన్నత స్థాయి అధికారులు సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తహసిల్దార్ తెలిపారు

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రత్యేక ఓటరు జాబితా(ఎస్ఐఆర్)కార్యక్రమ ప్రధాన లక్ష్యం

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం లో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన,సమీక్షా కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్,గ్రామ సర్పంచ్ శ్వేతా చంద్రబాబు, డిప్యూటీ సర్పంచ్ హాజర్ అలీ, సీనియర్ నాయకుడు చౌదరి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రధాన



లక్ష్యమని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నందున ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు.కొత్తగా ఓటరు నమోదు, వివరాల సవరణ,మార్పులుచేర్పులకు ఈ కార్యక్రమం మంచి అవకాశమని పేర్కొన్నారు. గ్రామాల్లో నిరక్షరాస్యులకు ఫారాలు నింపడంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు సహకరించాలని చంద్రశేఖర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ఓటరు జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా ఈ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఎజాస్ అలీ,ఉమ్మడి మండలాల మాజీ వైస్ ఎంపీపీ బోడంపాటి చంద్రబాబు గౌడ్, గౌరవ అధ్యక్షుడు అమృతం దామోదర్,
తుంపల్లి సర్పంచ్ రామచంద్రయ్య,వార్డు సభ్యులు అన్వర్, రమేష్,అస్లంపాషాజానీపుర చెన్నప్ప,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అధికారులు,వార్డు ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతేనే అధికారులకు కళ్లు తెరుచుకుంటాయా.?

**అధికారుల నిర్లక్షనికి నిదర్శనం క్లాసిక ఎదురుగా ప్రాణాంతక గుంతలు**

**మేడ్చల్ ఎన్ హెచ్ -44లో క్లాసిక్ హోటల్ ఎదురుగా భారీ గుంతలు - ప్రమాదాలకు ఆహ్వానం**

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
మేడ్చల్ పట్టణంలోని ఎన్ హెచ్ -44 జాతీయ రహదారిపై క్లాసిక్ హోటల్ ఎదురుగా ఏర్పడిన భారీ గుంతలు వాహనదారులకు శాపంగా మారాయి.నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై గుంతలు నెలకొనడంతో ప్రతి రోజు ప్రమాద భయం వెంటాడుతోంది.వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించక ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.
ఇంతటి కీలకమైన జాతీయ రహదారిపై ఇలాంటి దుస్థితి



నెలకొన్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రమాదాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందస్తుగా గుంతలను పూడ్చి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.
ప్రాణాలు పోయిన తర్వాత స్పందించడం కాదు... ప్రమాదాలు జరగక ముందే చర్యలు తీసుకోవాలి. సంబంధిత జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి క్లాసిక్ హోటల్ ఎదురుగా ఉన్న ప్రాణాంతక గుంతలను శాశ్వతంగా మరమ్మతు చేసి వాహనదారులకు సురక్షితమైన రహదారిని అందించాలని ప్రజలు, ప్రయాణికులు, స్థానికులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

# కోహెడలో ఇంటిగ్రేటెడ్ హోల్ సేల్ చేపల మార్కెట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

**47.03 కోట్లతో కోహెడలో ఎగుమతి ఆధారిత ఇంటిగ్రేటెడ్ హోల్‌సేల్ చేపల మార్కెట్‌కు శంకుస్థాపన**





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎగుమతి ఆధారిత ఇంటిగ్రేటెడ్ హోల్‌సేల్ చేపల మార్కెట్‌కు రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి,మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శుక్రవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారులు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు.జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ముదిరాజుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎలాంటి అడ్డంకులు వచ్చినా వెనుకడుగు వేయబోనని,అవసరమైతే మంత్రి,ఎమ్మెల్యే పదవులకే కాకుండా ప్రాణత్యాగానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.దేశంలోనే సముద్రతీర ప్రాంతం కాకుండా అంతర్గత రాష్ట్రంలో ఏర్పాటు కానున్న తొలి ఆధునిక మంచినీటి చేపల ఎగుమతి కేంద్రంగా ఈ ప్రాజెక్టు నిలుస్తుందని మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం,రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రస్తుతం మంచినీటి చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని,రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే చేపలకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను విస్తరించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

ఈ మార్కెట్‌లో ఆధునిక శీతల గిడ్డంగులు,శుద్ధియూనిట్లు,ప్యాకేజింగ్ కేంద్రాలు, శిక్షణా కేంద్రం,కస్టమ్స్ సదుపాయాలు, భారీ హోల్‌సేల్ మార్కెట్ వంటి అన్ని ఆధునిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సుమారు రెండు వేల మంది వ్యాపారులు వ్యాపారం నిర్వహించే అవకాశం ఉండగా, ఐదు వేల మందికి ప్రత్యక్ష,పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు.
భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,
జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా కోహెడలో ఏర్పాటు చేస్తున్న ఎగుమతి ఆధారిత ఇంటిగ్రేటెడ్ హోల్‌సేల్ చేపల మార్కెట్ మత్స్యకారుల అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.బ్లూ రివల్యూషన్ లక్ష్యాలను సాకారం చేస్తూ మత్స్యకారులకు ఆధునిక మార్కెటింగ్ సౌకర్యాలు, గిట్టుబాటు ధరలు,ఎగుమతి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రైతులు, మత్స్యకారులు, కార్మికులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తోందని తెలిపారు.
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ,
కోహెడలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఎగుమతి ఆధారిత హోల్‌సేల్ చేపల మార్కెట్ తెలంగాణ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. విజయవాడ జాతీయ రహదారి, నాగార్జునసాగర్ రహదారి,ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపట్టడం ద్వారా మత్స్యకారులు, ముదిరాజ్,బెస్త వర్గాలకు విస్తృత ఉపాధి, మార్కెటింగ్ అవకాశాలుకల్పించబడతాయని తెలిపారు.ఈ ప్రాజెక్టు కోసం సుమారు 13 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తెలిపారు. అదనంగా మరో రూ.50 కోట్లు మంజూరు చేసి మొత్తం రూ.100 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు.
ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల,ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దూస వెంకటేష్,ఫిషరీస్ అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ,జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, మత్స్యకారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సాక్షిగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నిరాహార దీక్ష విరమణ..

**సిద్ధాపూర్ డంపింగ్ యార్డు తొలగించే వరకు ఉద్యమం ఆగదు.. -పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాటం రోజురోజుకూ ఉధృతమవుతోందిప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన నిరవధిక రిలే నిరాహార దీక్షలో భాగంగా మొదటి రోజు దీక్షను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో కొనసాగించారు. డంపింగ్ యార్డ్ పర్యటన సందర్భంగా కొత్తూరు పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించగా ఆయన అక్కడే నిరాహార దీక్షను ప్రకటించారు. అనంతరం రాత్రి 8 గంటల సమయంలో షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ (ఖాజా పాషా) నివాసంలో మీడియా సాక్షిగా తన దీక్షను విరమించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, సిద్ధాపూర్ ప్రాంత ప్రజల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ ఉద్యమం ఏమాత్రం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్యం, భవిష్యత్ తరాల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా డంపింగ్ యార్డు సమస్యకు ప్రభుత్వం వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ప్రజల గొంతుకగా, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడిన ఆయన,అందుకే తన మొదటి రోజు నిరాహార దీక్షను మీడియా సాక్షిగా విరమిస్తున్నట్లు తెలిపారు.డ్రై ఫ్రూట్స్ అందించి ఆయనతో దీక్ష విరమింపజేశారు.
ఇకపై ఉద్యమాన్ని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతిరోజూ ఒక్కో పాత్రికేయుడు లేదా సామాజిక సేవకుడి ఇంట్లో దీక్ష విరమించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డు సమస్యను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, పాత్రికేయులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి సంఘీభావం తెలిపారు. ఉద్యమానికి ప్రజల నుంచి వస్తున్న మద్దతు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతుందని, ప్రజల ఆకాంక్షలు నెరవేరే వరకు ఈ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు

# చింతూరు గ్రామ పంచాయతీలో పెసా గ్రామసభ

**అంగన్వాడీ ఆయా టీచర్ పోస్టు లు ఆదివాసీలకే కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానం..**

**న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్న ఆదివాసీలు..**

**ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులకు ధన్యవాదములు తెలిపిన ఆదివాసీలు..**



**వాజేడు,జులై 11,(ప్రజావినికిడి):**
ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన అంగన్వాడీ ఆయా టీచర్ పోస్టుల నోటిఫికేషన్ రాజ్యాంగం లోని 5,వ షెడ్యూల్ స్ఫూర్తిని దెబ్బతిసేలా ఉన్నాయని వాజేడు మండలం చింతూరు గ్రామపంచాయతీ ఆదివాసీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.చింతూరు గ్రామం లో అంగన్వాడీ ఆయా టీచర్ పోస్టులు రెండు ఎస్సి కి కేటాయించడంతో ఆదివాసీలకు అన్యాయం తీరని అన్యాయం జరిగిందని అన్నారు.అందుకే పెసా చట్టం ప్రకారం మాకు స్వయం నిర్ణయాధికారం, స్వయం పాలనా అధికారం రాజ్యాంగ బద్ధంగా లభించిందన్నారు. మా హక్కులను చట్టాలను పాలకులు లెక్కచేయనప్పుడు మా 5వ,షెడ్యూల్ పరిపాలన మేము కోన సాగిస్తామని ఆదివాసీలు పేర్కొన్నారు.5వ, షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీ ఏతరులకు భూమి హక్కులు,స్థిర చరాస్తులు పొగేసుకునే హక్కు, రాజకీయపరమైన హక్కులు లేనప్పుడు ఉద్యోగం పొందే హక్కు ఎక్కడిది అని ఆదివాసీలు ప్రశ్నించారు.మా ప్రాంతంలో మా రాజ్యం అంటూ నినదించారు. షెడ్యూల్ చట్టాలను ఉల్లంఘించి ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన ఆదివాసీ ఏతరులు మా నీళ్ల నిధులు, నియామకాలను కాజేస్తూ ఉన్నారని చివరికి మా బ్రతుకులను హరిస్తున్నట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అంగన్వాడీ నోటిఫికేషన్ అదేవిదంగా రిజర్వేషన్ విధానాన్ని వ్యతిరేఖిస్తూ ఉన్నామని అన్నారు.శుక్రవారం చింతూరు గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం సుమాంజలి అధ్యక్షతన గ్రామం లో పెసా గ్రామసభ నిర్వహించుకున్నట్టు తెలిపారు. అంగన్వాడీ ఆయా టీచర్ పోస్టులు ఆదివాసీ లకే కేటాయించాలని చేతులు ఎత్తి 48 మంది ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్టు వివరించారు. గ్రామం లో మొత్తం ఆదివాసీల ఓట్లు ఉండగా 48 మంది హాజరు అయ్యారు. చింతూరు గ్రామానికి కేటాయించిన ఆయా టీచర్ పోస్టుల కు సంబందించిన దరఖాస్తు చేసుకునే ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేసి ఎస్టీ లకు మాత్రమే కేటాయించేలా ఫ్రెష్ నోటిఫికేషన్ జారీ చేయాలని తీర్మానం చేసినట్టు వారు తెలిపారు. ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి సహాయం తో ఆయన పెసా చట్టం పై తమకు కల్పించిన అవగాహన తో పెసా గ్రామసభ నిర్వహించుకొని ఆదివాసీల స్వయం నిర్ణయాధికారాన్ని ప్రకటించుకున్నామని ఆదివాసీలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎటువంటి గొడవలకు తావు ఇవ్వకుండా భద్రతా బాధ్యలు వాజేడు ఎస్సై జక్కుల సతీష్ హాజరు అయ్యారు.పెసా ఉపాధ్యక్షులు పెద్ది జగపతి బాబు,పంచాయతీ సెక్రటరీ అశోక్, పెసా మొబలిజర్ తుమ్మ రమేష్,మాజీ సర్పంచ్ బుల్లేశ్వరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మున్సిపాలిటీ 5వ వార్డులో రూ.36 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ పట్టణ ప్రణాళిక అభివృద్ధిలో భాగంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ 5వ వార్డులోని చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో రూ.36 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,
ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతఇస్తోందన్నారు.పట్టణంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంతో పాటు ఆధునిక మౌలిక వసతుల కల్పన కోసం దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,మున్సిపల్ ఏఈ సాయి కిరణ్,నరేష్,కౌన్సిలర్ కొప్పినూరు ప్రవీణ్,రాజు నాయక్,మురళీమోహన్ (అప్పి), అనిల్ కుమార్,కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖదీర్,లతా శ్రీశైలం గౌడ్,సాదిక్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,రవికుమార్ గుప్తా,సర్పంచ్ చందు నాయక్,మహబూబ్,రవితేజ,మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ల్యాడ్స్ పనులను ఏడాదిలోపు పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి..**






**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
జిల్లాలో ఎంపీ స్థానిక ప్రాంతాల అభివృద్ధి నిధి (ఎంపీలాడ్స్) పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి అధికారులను ఆదేశించారు.ప్రతి
పనిని సమగ్ర ప్రణాళికతో అమలు చేస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఎంపీ ల్యాడ్స్ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎంపీ ల్యాడ్స్‌తో పాటు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో కూడా ప్రతి పనికి అవసరమైన అంశాలతో కూడిన చెక్‌లిస్ట్‌ను రూపొందించి, దశలవారీగా పరిశీలిస్తూ పనులు చేపట్టాలని తెలిపారు.పనుల ఆలస్యం వల్ల అంచనా వ్యయం పెరుగుతుందని పేర్కొంటూ, భూవివాదాలు, యాజమాన్య సమస్యలు వంటి అంశాలను ముందుగానే గుర్తించి ఫీజిబిలిటీ నివేదికల్లో పొందుపరచాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ పనులకు సంబంధించిన అంచనాలను 15 రోజుల్లోగా సిద్ధం చేసి సమర్పించాలని, ముఖ్యంగా జీహెచ్ఎంసీ, మున్సిపల్ ప్రాంతాల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల అమలులో స్థలం లేదా అంచనా వ్యయంలో మార్పులు అవసరమైతే జిల్లా కలెక్టర్ అనుమతి పొందిన అనంతరమే అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ,ఎస్టీ వర్గాల కోసం మంజూరైన పనులను ఆయా ప్రాంతాల్లోనే చేపట్టాలని, నాణ్యత నియంత్రణ (క్యూసి) నివేదికల్లో సూచించిన లోపాలను వెంటనే సరిదిద్ది, అవసరమైన రికవరీలు, డిడక్షన్లు చేపట్టాలని తెలిపారు. లేనిపక్షంలో ఆడిట్ అభ్యంతరాలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.ప్రతి పనికి ప్రారంభ దశ,మధ్యంతర దశ,పూర్తయిన అనంతరం అనే మూడు దశల్లో జియో ట్యాగింగ్ ఫొటోగ్రాఫ్‌లు తప్పనిసరిగా నమోదు చేయాలని, పూర్తయిన పనులకు అసెట్ హ్యాండోవర్ సర్టిఫికెట్లు జారీ చేసి సంబంధిత రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పూర్తయిన పనుల వివరాలను వెంటనే సంబంధిత వ-సాక్షి పోర్టల్‌లో నవీకరించాలని ఆదేశించారు.అనధికార కాలనీలు లేదా ప్రభుత్వ యాజమాన్యం నిర్ధారణ కాని భూముల్లో పనులను ప్రతిపాదించవద్దని, భూమి యాజమాన్యాన్ని ముందుగానే చట్టబద్ధంగా నిర్ధారించుకోవాలని తెలిపారు. కాంట్రాక్టర్లపై పూర్తిగా ఆధారపడకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది స్వయంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ పనుల నాణ్యతను పర్యవేక్షించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 148 ఎంపీ ల్యాడ్స్ పనులను నెల రోజుల్లో గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. ముఖ్యంగా 16వ, 17వ రాజ్యసభ సభ్యుల నిధులతో చేపట్టిన పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అమలు సాధ్యం కాని పనులకు రద్దు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఫీజిబిలిటీ నివేదికలు,లైన్ ఎస్టిమేట్లను 15 రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు.
అదేవిధంగా సీడీపీ,ఎస్ డిఎఫ్ ఎంపీ ల్యాడ్స్, డీఎంఎఫ్‌టీ,సీబీఫ్ తదితర అభివృద్ధి పథకాల అమలుపై కూడా ఇదే తరహా సమీక్షలు నిర్వహించి, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీపీఓ సౌమ్య, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, వివిధ అమలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పంచాయితీ



**జూలై 10 (ప్రజావినికిడి):**
కాళేశ్వరంపై దాగుడు మూతలు కొనసాగుతున్నాయి. ఎవరిది నిజం అన్నది తేలడం లేదు. అధికార కాంగ్రెస్ కాళేశ్వరం పనికిరాదని, నీరు ఎత్తిపోయడానికి లేదని చెబుతోంది. చెరువులు కుంటలు నింపాలంటే ఎత్తిపోయాల్సిందే అని విపక్ష బిఆర్ఎస్ వాదిస్తోంది. సందట్లో సడేమియ్యాలా బిజెపి గోడవాటం వాదనలు చేస్తోంది. ఇందులో ఎవరు నిజం..ఎవరు అబద్ధం అన్నది తేలాల్సి ఉంది. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి పోయడంలో ఉన్న ఇబ్బందులు, కష్టనష్టాలను నిపుణుల కమిటీ తేల్చాల్సి ఉంది. ఎందుకంటే ఎల్‌నినో ప్రభావంతో వర్షాల జాడ లేకుండా పోయింది. జలాశయాలు వట్టిపోయాయి. ఎస్సారెస్పీ సహా గోదావరి బేసిన్‌లోని ప్రతి జలాశయం ఇప్పటికే డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. వానలు కురిసే అవకాశమూ తక్కువగానే ఉన్నది. ఎగువ నుంచి వరద వచ్చే ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ క్రమంలో కన్నెపల్లిలో పంప్‌లను ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేస్తే తద్వారా ఎల్లంపల్లి సహా మధ్యమానేరు, దిగువ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్, మల్కపేట తదితర రిజర్వాయర్లను నింపుకోవచ్చని బిఆర్ఎస్ వాదిస్తోంది. అదే విధంగా దేవాదుల నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా రేవంత్ సర్కార్ నీటిని లిఫ్ట్ చేయడం లేదని కూడా హరీస్ రావు అన్నారు. కేవలం ఎన్డీఎస్ఏ నివేదికలను సాకుగా చూపుతూ ప్రాణహిత జలాలను ఒడిసిపట్టకుండా దిగువకు వదిలిపెడుతున్నట్లు ఆరోపిస్తున్నారు.. కేవలం ఏపీలోని కృష్ణా డెల్టా కోసమే రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రాజెక్టులను పడావు పెడుతున్నారని ఆరోపించారు కూడా. అయితే ఇందులో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది. దీనిని ఎవరు తేల్చాలన్నది ప్రజలకు తెలియదు. ప్రస్తుతం సర్కార్ వ్యవహరిస్తున్న తీరు సైతం అందుకు బలాన్ని చేకూర్చుతున్నది. ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల పంపింగ్ స్టేషన్ల నుంచి నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టి, తద్వారా పంటలు.. రైతుల ప్రయోజనాలను కాపాడాలని తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం డిమాండ్ చేసింది. బరాజ్‌ల్లో మినిమమ్ డ్రా డౌన్ లెవల్ మేరకు జలాలను నిల్వ చేయవచ్చని, తద్వారా ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశం లేదని స్పష్టంచేసింది. అదీగాక ఎస్సారె-స్పీ ఎగువన, దిగువన ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం వరకు వరదనే లేకుండా పోయింది. కానీ మేడిగడ్డ బరాజ్ వద్ద ప్రాణహిత నుంచి ప్రవాహం కొనసాగుతున్నది. మరోవైపు కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటర్ల ద్వారా రోజుకు 2 టీఎంసీలను ఎత్తిపోసుకొనే సామర్థ్యమున్నది. మరోవైపు ఏపీ ప్రభుత్వం ఎల్ నినో నేపథ్యంలో అప్పుడే ఎత్తిపోతలను ప్రారంభించింది. గోదావరిలో వస్తున్న వరదను ఉపయోగించుకుని కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నది. పోలవరం డ్యామ్ పూర్తయ్యే వరకు కుడికాలువ ద్వారా గోదావరి జలాలను తరలించేందుకుని ఏలూరు జిల్లాలో పట్టిసీమ లిఫ్ట్ స్కీమ్‌ను ఏపీ గతంలోనే చేపట్టింది. రోజుకు 8,500 క్యూసెక్కుల జలాలను గోదావరి నుంచి లిఫ్ట్ చేసి కుడికాలువ ద్వారా కృష్ణా డెల్టా ఆయకట్టుకు 80 టీఎంసీల మేరకు సాగునీటిని అందించడం ప్రధాన లక్ష్యం. అదేవిధంగా పోలవరం కుడికాలువకు సమాంతరంగా తాడిపూడి కెనాల్‌ను సైతం ఎపి నిర్మించింది. తాడిపూడి లిఫ్ట్ ద్వారా ఇక్కడా 1,400 క్యూసెక్కులను తరలించే ఏర్పాట్లు చేసింది. ఈ రెండు కాలువల ద్వారా గోదావరి జలాలను మళ్లిస్తున్నది. ప్రస్తుతం సూపర్ ఎల్ నినో నేపథ్యంలో పొరుగున ఏపీ ప్రభుత్వం పట్టిసీమ, తాడిపూడి లిఫ్టలను ప్రారంభించింది. సామర్థ్యం మేరకు గోదావరి జలాలను ఎత్తి పోసేందుకు సిద్ధమైంది.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాలు పడటం లేదని,మరోవైపు కేంద్ర జలసంఘం తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని పెద్ద ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి నిల్వలు సాధారణ స్థాయి కంటే సుమారు 16-46 శాతం తకువగా ఉన్నాయని వివరించారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రాణహిత నది మాత్రమే ఎల్లప్పుడూ ప్రవహించే నది. రాష్ట్రంలో నీరు లేని పరిస్థితిలోనూ ప్రాణహిత-గోదావరిలో వినియోగయోగ్య మైన వరద ప్రవాహాలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ఈ మూడు లిఫ్టల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించుకోవడం అత్యంత సమంజసమని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రాణహితలో వరద నీటిమట్టం మేడిగడ్డ ఎండీడీఎల్ కంటే ఎత్తుగా కొనసాగుతున్నంతకాలం, మేడిగడ్డ నుంచి కన్నెపల్లి పంప్‌స్టేషన్ నీటిని లిఫ్ట్ చేసి, అన్నారం, సుందిల్ల బరాజ్‌లను ఎండీడీఎల్ స్థాయిల వద్దే కొనసాగిస్తూ, నీటిని ఎల్లంపల్లి వరకు తరలించవచ్చని, అది హైడ్రాలిక్‌పరంగా స్థిరమైన, నమ్మకమైన విధానమని విశ్రాంత ఇంజనీర్లు స్పష్టంచేశారు. గత వరద అనుభవాల ప్రకారం, సాంకేతిక నియమాలకు లోబడి, జాగ్రత్తతో, సురక్షిత పద్ధతుల్లో లిఫ్టులను నడిపితే గ్రామాల ముంపు, ఆస్తి నష్టం, ప్రాణనష్టం వంటి ప్రమాదాలు లేకుండానే నీటి పంపింగ్ వ్యవస్థను సఫలీకృతంగా వినియోగించుకోవచ్చని విశ్రాంత ఇంజనీర్లు చెబుతున్నారు. అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో పంటలు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా గోదావరిలో వచ్చే వరదనీటిని కాపాడుకోవాలి. అది ఎలా చేస్తారన్నది ఆలోచన చేయాలి. ప్రస్తుత దుర్భర పరిస్థితుల్లో సాగు,తాగునీటి అవసరాల కోసం అత్యసవర కార్యాచరణ సిద్ధం చేయాలి. అదికూడా యుద్ధప్రాతిపదిక సాగాలి. అప్పుడే మనకు నీటి కష్టాలు తీరుతాయి. పదేపదే విమర్శలతో కాలయాపన చేయడం కూడా మంచిది కాదు. ప్రజల, రైతుల ప్రయోజనం దృష్ట్యా కార్యరంగం లోకి దిగాల్సి ఉంది.

## మరోమారు అధికార కోసం జగన్‌కు ఛాన్స్ లేదు

### అడిగితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు

### కేంద్రమాజీ మంత్రి చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు



**విశాఖపట్నం,జూలై 10(ప్రజావినికిడి):**
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మావిగన్‌పై కేంద్రమాజీ మంత్రి చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మావిగన్ అంటే మామిడి పండు అని అనుకుంటున్నారని జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వచ్చే ఎన్నికల్లో ఇదే అంశంపై జగన్ వెళ్తారంటే అయ్యే పనికాదన్నారు. ఒకే ఒక్క ఛాన్స్ అని జగన్ అడిగితే ప్రజలు ఇచ్చారని.. ఇక ఆయనకు ఎటువంటి ఛాన్స్ ఇవ్వరని వ్యాఖ్యానించారు. జగన్ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని.. ఏదో ఊహించుకొని మాట్లాడుతున్నారని అన్నారు. జగన్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు 11 ఉన్నాయని.. ఎన్నికల ముందు జైలుకు వెళ్తారా? లేదా? అనేది ముందు తెలుసుకోవాలని కేంద్రమాజీ మంత్రి హితవుపలికారు. జయలలితకు ఒక న్యాయం? జగన్‌కు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. 'జగన్ మావిగన్ అంటే నేను తిరుపతి అంటాను.. రాజధానిని రాయలసీమలో పెట్టమని అంటాను' అంటూ చింతా మోహన్ వ్యాఖ్యలు చేశారు.

## రోడ్డు ప్రమాద ఘటనలో మరో ఇద్దరు కూలీల మృతి

**రాజన్న సిరిసిల్ల,జూలై 10 (ప్రజావినికిడి)::**వేములవాడ మండలం అనుపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో ఇద్దరు మృతిచెందారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అర్చన, రంజీ ప్రభాకర్ అనే ఇద్దరు కూలీలు మరణించారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య మూడుకు చేరింది. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా పూణెళి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం ఇటీవల తెలంగాణకు వచ్చారు. కరీంనగర్ జిల్లా బోయినపల్లి మండలంలోని జెగ్గారావుపల్లె వద్ద కొదురుపాకకు చెందిన కాంట్రాక్టర్ ద్వారా ఇక్కడ వరినాట్లకు కూలీలుగా వెళ్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం నాడు తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌లో వరి నాట్లు వేసేందుకు 17 మంది మహిళలు, ఆరుగురు పురుషులు వెళ్లారు. నాట్లు ముగించుకుని సాయంత్రం డ్రైవర్‌తో సహా మొత్తం 24 మంది టాటా ఏస్ వాహనంలో తిరుగు ప్రయాణమయ్యారు. వారు అనుపురం వద్దకు చేరుకోగానే వెనుక నుంచి ఆర్టీసీ అ÷-దదె వాహనం ఢీకొట్టింది. దీంతో ఆటో దాదాపు పది అడుగుల దూరంలోకి ఎగిరిపడి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న వాసుదేవ్ (35) కూలీ అక్కడికక్కడే మృతిచెందాడు. డ్రైవర్‌తో పాటు 23 మందదికి తీవ్ర గాయాలయ్యాయయి. వారిని హుటాహుటిన వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఇందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండగా.. అర్చన, రంజీ ప్రభాకర్ అనే ఇద్దరిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు.

## ఒకే కాన్పులో నలుగురు పిల్లల జననం

### తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాల వెల్లడి



**జయపుర,జూలై 10(ప్రజావినికిడి):**
రాజస్థాన్ లోని ఝులావర్ లో ఒక అరుదైన ఘటన చోటుచేసుకుంది. 25 ఏళ్ల ఓ మహిళ ఒకే ప్రసవంలో నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. వారిలో ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగబిడ్డ ఉన్నారు. శిశువులు నెలలు నిండకుండానే జన్మించడం, బరువు కూడా తక్కువగా ఉండటంతో వారిని ప్రస్తుతం నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో ఉంచి వైద్యులు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. ఝులావర్ నగరంలోని భోయ్ మొహల్లా నివాసితులైన జ్యోతి కశ్యప్ (25), అరుణ్ కశ్యప్ దంపతులకు ఇప్పటికే ఒక సంతానం ఉంది. రెండో ప్రసవం కోసం ఆమె స్థానిక ప్రభుత్వ హీరా కున్వర్ బా మహిళా ఆసుపత్రిలో చేరారు. బుధవారం ఉదయం వైద్యులు ఆమెకు సిజేరియన్ నిర్వహించగా నలుగురు శిశువులు జన్మించారు. సుమారు 29 వారాలకే ప్రసవం జరగడంతో శిశువులు కేవలం 1.1 కిలోల నుంచి 1.2 కిలోల బరువు మాత్రమే ఉన్నారు. సాధారణంగా పూర్తి నెలలు నిండిన శిశువులు 2.5 కిలోల బరువు ఉంటారని, అయితే ఈ శిశువుల ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో వారికి శ్వాస అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వైద్యులు వెల్లడించారు. తన వృత్తి జీవితంలో ఒకే ప్రసవంలో నలుగురు శిశువులు జన్మించడం చూడటం ఇదే మొదటిసారని డాక్టర్ విశాల్ పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి 24,000 ప్రసవాల్లో ఒకరికి మాత్రమే ఇలా జరిగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తల్లి జ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆమెను గైనకాలజీ వార్డుకు తరలించినట్లు వైద్యులు తెలిపారు. శిశువుల్లో ఒకరి ఆరోగ్యం స్వల్పంగా మెరుగుపడగా మిగిలిన ముగ్గురి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు. ఈ పరిణామంపై తండ్రి అరుణ్ కశ్యప్ హర్షం వ్యక్తంచేశారు. తాను ఒక కుమార్తె పుడుతుందని ఆశించాను. కానీ దేవుడు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడిని ప్రసాదించాడు. దైవ నిర్ణయం ఏదైనా తమకు సంతోషమేనని ఆయన పేర్కొన్నారు.

## కరూరు బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

### విజయ్ ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు



**చెన్నై,జూలై 10(ప్రజావినికిడి):**
విజయ్ ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు ఉద్యోగ పత్రాల పంపిణీకి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ నియామక పక్రియను ముందుకు తీసుకెళ్లవచ్చని కోర్టు స్పష్టం చేసింది. ఉద్యోగ నియామకాలు కేవలం 'తాత్కాలికం' మాత్రమేనని న్యాయస్థానం మెలిక పెట్టింది. భవిష్యత్తులో తుది తీర్పుకు లోబడి ఈ నియామకాలు ఉంటాయని స్పష్టం చేసింది. జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్ శక్తివేల్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపింది. విచారణ సందర్భంగా ధర్మాసనం.. ప్రభుత్వం ఈ ఉద్యోగాలు ఇవ్వడానికి అనుసరించిన మార్గదర్శకాలు ఏమిటి?.. బాధితుల కుటుంబాలకు ఆ అర్హతలు ఉన్నాయా లేదా? అనే విషయాలపై పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎలాంటి స్పష్టమైన పాలసీ లేకుండా.. విపత్తు బాధితులకు ఉద్యోగాలు కేటాయించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16 (సమానత్వ హక్కు) పరిధిలోకి వస్తుందో లేదో సమీక్షిస్తామని పేర్కొంది. కాగా, బాధితుల కుటుంబాలకు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం విజయ్ నియామక పత్రాలు అందజేయనున్నారు. అయితే, ఈ కేసును కోర్టు మళ్లీ విచారించే వరకు లబ్ధిదారులకు మొదటి నెల జీతం చెల్లించకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణను జూలై 21కి వాయిదా వేసింది.

## రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల ధర్నా

### కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ పై పోరుబాట



**విజయవాడ,జూలై 10(ప్రజావినికిడి):**రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీసవేతనం రూ. 26 వేలతో పాటు పెన్షన్, వైద్యసదుపాయం కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఆందోళనకు దిగారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌ల వద్ద నిరసనలు చేపట్టారు. విశాఖ జగదాంబ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. విజయవాడ ధర్నాచౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఆందోళన చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రకటించిన విధంగా జీతాన్ని వెంటనే పెంచి కార్యకర్తలపై రాజకీయ వేధింపులను ఆపాలని కోరారు. ప్రస్తుతం వాడుతున్న నవచేతన యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిరసన చేపట్టారు.సీ.ఐ.టీ.యు నేత కందారపు మురళి నేతృత్వంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట వేలాది మంది అంగన్వాడి వర్కర్లు తో రిలే నిరాహారదీక్ష చేపట్టారు.అంగన్వాడి వర్కర్ లకు ఈ.ఎస్. ఐ, పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. సంక్షేమ పథకాలు అంగన్వాడి వర్కర్ లకు అందించాలన్నారు. కాగా ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలతో పాటు పెన్షన్, పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఈ రోజు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపట్టారు. పేద గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు సేవలంధిస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనలకు పిలుపిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 55,607 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు, 48,770 మినీ కేంద్రాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అంగన్‌వాడీలకు రూ.26 వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అంగన్‌వాడీల వేతనాలను పీఆర్సీకి అనుసంధానం చేయడంతో పాటు, గుజరాత్ హైకోర్టు తీర్పునకు అనుగుణంగా జీతాలు పెంచాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. హెల్పర్ల ప్రమోషన్‌కు 5 ఏళ్ల సీనియారిటీ నిబంధనను రద్దు చేయాలని అన్నారు. అంగన్‌వాడీలకు 'తల్లికి వందనం' సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. సిగ్నల్ సమస్యలతో తీవ్ర ఇబ్బంది పెడుతున్న ముఖ గుర్తింపు ఫేస్ యాప్‌ను, పనిభారం పెంచే నవచేతన యాప్‌ను తక్షణమే రద్దు చేయాలి. పెండింగ్‌లో ఉన్న టీఏ, మెయింటినెన్స్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.




# టీమిండియాపై బీసీసీఐ సీరియస్..

ఇంగ్లండ్ పర్యటనలో వరుసగా మూడు టీ20 మ్యాచ్‌ల్లో ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో భారత క్రికెట్ జట్టు కోచింగ్ స్టాఫ్‌పై వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. టీ20 సిరీస్‌లో జట్టు కనబరిచిన నిరాశాజనక ప్రదర్శనపై బీసీసీఐ కోచింగ్ స్టాఫ్, ఆటగాళ్ల ప్రదర్శనను నిశితంగా సమీక్షించనుంది. నిజానికి ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కాంట్రాక్ట్ 2027 వరకు ఉన్నప్పటికీ, జట్టు ఇటీవలి పేలవమైన ఆటతీరుతో ఆయన పదవికే ముప్పు పొంచి ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమిండియా బ్యాక్-టు-బ్యాక్ రెండు టీ20 సిరీస్‌లను కోల్పోయింది. మొదట ఐర్లాండ్ చేతిలో 2-0తో వైట్‌వాష్ అయిన భారత జట్టు, ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోనూ 3-0తో వెనుకబడి సిరీస్‌ను చేజార్చుకుంది. భారత్-ఇంగ్లండ్ మధ్య ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు జరగ్గా.. అందులో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటనలో మేనేజ్‌మెంట్ తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాల వల్లే బీసీసీఐ ఈ సమీక్షకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్‌ను జట్టు నుండి తప్పించడంపై మేనేజ్‌మెంట్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టీ20 తర్వాత శాంసన్‌ను పక్కన పెట్టారు. అతని స్థానంలో వైభవ్ సూర్యవంశీని ఓపెనర్‌గా బరిలోకి దించినప్పటికీ, అతడు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. మరోవైపు ఇషాన్ కిషన్, తిలక్ వర్మల ఫామ్ కూడా టీమిండియాకు పెద్ద తలనొప్పిగా మారింది. ఐర్లాండ్ సిరీస్‌తో కలుపుకొని ఈ మొత్తం పర్యటనలో తిలక్ వర్మ బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే, వరుసగా ఫెయిల్ అవుతున్నప్పటికీ కేవలం వైస్ కెప్టెన్ (ఉప-కెప్టెన్) అనే ఒకే ఒక్క కారణంతోనే తిలక్ వర్మను జట్టు నుండి తప్పించడం లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేయర్‌గా ఉన్న ఇషాన్ కిషన్ సైతం ఇంగ్లండ్‌లోని పిచ్‌ల స్వింగ్, బౌన్స్‌ను తట్టుకోలేక పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు.

# ఆఖరి టీ20కి భారత జట్టులో భారీ మార్పులు

## రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్

ఇంగ్లండ్ పర్యటనలో వరుస పరాజయాలతో సిరీస్ కోల్పోయిన టీమిండియా నామమాత్రపు ఆఖరి టీ20కి సిద్ధమైంది. శనివారం సౌతాంప్టన్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్ కూడా గెలిచి అంతర్జాతీయ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. నాలుగో టీ20 విజయానంతరం ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఇదే విషయాన్ని తెలియజేశాడు. టీ20ల్లో అగ్రస్థానాన్ని అందుకోవడమే తమ లక్ష్యమని చెప్పాడు. దాంతో ఈ మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. పేలవ బ్యాటింగ్, చెత్త బౌలింగ్‌తో వరుస పరాజయాలను మూటగట్టుకున్న టీమిండియా.. ఆఖరి మ్యాచ్‌లో భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. సంజూ శాంసన్ స్థానంలో వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడి తీవ్రంగా నిరాశపర్చిన వైభవ్‌ను పక్కనపెట్టవచ్చు. లేదంటే అతన్ని కొనసాగించి ఇషాన్ కిషన్‌పై వేటు వేసి సంజూ శాంసన్‌ను ఫస్ట్ డౌన్‌లో ఆడించవచ్చు. ఏది ఏమైనా సంజూ శాంసన్ రీఎంట్రీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. అవసరమైతే అభిషేక్ శర్మకే రెస్ట్ ఇవ్వవచ్చు. ఇషాన్ కిషన్ కూడా ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లండ్‌తో సిరీస్‌లో తీవ్రంగా నిరాశపర్చాడు. ఐర్లాండ్‌తో రెండు టీ20ల్లో 1, 12 పరుగులు చేసిన ఇషాన్.. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో వరుసగా 0, 49, 13, 4 పరుగులు చేసి తీవ్రంగా నిరాశపర్చాడు. రెండో టీ20లో 49 పరుగులు చేసినా స్లోగా బ్యాటింగ్ చేసి విమర్శలపాలయ్యాడు. శివమ్ దూబె కూడా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. అతన్ని తప్పించాలనుకుంటే యువ ఆల్‌రౌండన్ సూర్యాన్ష్ షెడ్జే తుది జట్టులోకి వస్తాడు. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ కూడా దారుణంగా విఫలమయ్యాడు. టాపార్డర్‌ను కొనసాగించాలనుకుంటే సంజూ శాంసన్ కోసం తిలక్‌పై వేటు వేయవచ్చు. లేదంటే శివమ్ దూబేను కొనసాగించి సూర్యాన్ష్ కోసం తిలక్‌ను తప్పించవచ్చు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో తిలక్ వర్మ వరుసగా 13, 24, 3, 11 పరుగులే చేశాడు. ఇప్పటికే అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్షర్ పటేల్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా కొనసాగనుండగా.. వరుణ్ చక్రవర్తి గాయం నుంచి కోలుకుంటే బరిలోకి దిగుతాడు. లేదంటే వాషింగ్టన్ సుందర్ జట్టులో కొనసాగుతాడు. పేస్ బౌలర్లుగా ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ బరిలోకి దిగనున్నారు. హర్షిత్ రాణా కోలుకుంటే ప్రసిధ్ కృష్ణపై వేటు పడనుంది. ఇంగ్లండ్‌తో ఆఖరి టీ20కి భారత తుది జట్టు(అంచనా) వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, సంజూ శాంసన్/ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబే, తిలక్ వర్మ/సూర్యాన్ష్ షెడ్జే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్/వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా/ప్రసిధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్.




# బిగ్‌బాష్ లీగ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న చెన్నై నగరం



ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రారంభం కానున్న బిగ్ బాష్ లీగ్ (2026-27 సీజన్) ప్రారంభ మ్యాచ్‌కు భారతదేశంలోని చెన్నై నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. తద్వారా భారత్‌లో ఒక మ్యాచ్‌ను నిర్వహించబోతున్న తొలి విదేశీ క్రికెట్ లీగ్‌గా బిగ్ బాష్ లీగ్ రికార్డు నెలకొల్పనుంది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో శుక్రవారం ఈ చరిత్రాత్మక ప్రకటనను అధికారికంగా వెల్లడించారు. డిసెంబర్ 12న చెన్నైలోని ఐకానిక్ 'ఎమ్ఏ చిదంబరం స్టేడియం' (చేపాక్) లో జరిగే ఈ ఓపెనింగ్ మ్యాచ్‌లో మెల్బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్లు తలపడనున్నాయి. డిసెంబర్ నెలలో భారతదేశం అంతటా జరగనున్న వారం రోజుల పాటు సాగే ఆస్ట్రేలియా సాంస్కృతిక, వ్యాపార, క్రీడా ఉత్సవం 'జీ డే నమస్తే'లో ఈ బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ ఒక ప్రధాన ఆకర్షణగా నిలవనుందని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య క్రీడలు, సాంకేతికత, పెట్టుబడులను పెంపొందించేందుకు కుదిరిన 'సహకార రోడ్‌మ్యాప్' లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. "భారతదేశం అంతటా, ముఖ్యంగా చెన్నైలో అద్భుతమైన క్రికెట్ ప్రేమికులు ఉన్నారు. చేపాక్ స్టేడియంలో మ్యాచ్‌కు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వస్తారని మేము ఆశిస్తున్నాము" అని బిగ్ బాష్ లీగ్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ అలిస్టర్ డోబ్సన్ సంతోషం వ్యక్తం చేశారు.

# వైభవ్ సూర్యవంశీకి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంది

## • సూర్యవంశీ వైఫల్యంపై ధోనీ సంచలన వ్యాఖ్యలు

భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ, ప్రస్తుత సంచలన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఇద్దరూ బీహార్ రాష్ట్రానికి చెందినవారే. ఒకరు ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తే, మరొకరు 15 ఏళ్ల ప్రాయంలోనే ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో వైభవ్ వరుస వైఫల్యాలతో సతమతమవుతున్న వేళ, అతని ఆటతీరుపై ధోనీ తొలిసారి స్పందించారు. రాజస్థాన్ రాయల్స్ జట్టు తరఫున ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఇంగ్లాండ్ పర్యటన పెద్దగా కలిసిరావడం లేదు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్, ఇక్కడి పిచ్‌లపై పరుగులు సాధించడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కేవలం 14 సగటుతో 42 పరుగులు మాత్రమే చేయగలిగాడు. శ్రీలంకలో జరిగిన త్రైపాక్షిక సిరీస్‌లో 200 పైగా స్ట్రైక్ రేట్‌తో, కేవలం 29 బంతుల్లో 94 పరుగులు చేసి రికార్డులు సృష్టించిన ఈ యువ ఆటగాడి ఫామ్ ఒక్కసారిగా పడిపోవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. క్రికెట్ ప్రపంచంలో వైభవ్ ప్రదర్శనపై చర్చ జరుగుతున్న వేళ, ధోనీ పుట్టినరోజు సందర్భంగా క్రీడా జర్నలిస్ట్ విమల్ కుమార్ ఆయనను కలిశారు. ఒకే రాష్ట్రానికి చెందిన వైభవ్‌ను ఎప్పుడైనా కలిశారా అని ప్రశ్నించగా ధోనీ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. తామిద్దరం అధికారికంగా ఎప్పుడూ కలుసుకోలేదని, కానీ ఒకసారి అనుకోకుండా ఒకరినొకరు దాటుకుంటూ వెళ్లామని, మాట్లాడుకునే అవకాశం రాలేదని ధోనీ స్పష్టం చేశారు. అయితే వైభవ్ ఆటపై స్పందిస్తూ.. "వైభవ్ సూర్యవంశీకి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంది. ప్రపంచమంతా అతని ఆటను గమనిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో రాణించగల అద్భుతమైన నైపుణ్యం ఆ కుర్రాడిలో ఉంది" అంటూ ధోనీ కొనియాడారు. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్న యువ ఆటగాడికి ధోనీ ఇచ్చిన ఈ మద్దతు పెద్ద ఊరటనిస్తుందనడంలో సందేహం లేదు. భారతదేశంలోని ఫ్లాట్ పిచ్‌లపై అలవోకగా సిక్సర్లు బాదిన వైభవ్‌కు ఇంగ్లాండ్ పిచ్‌లపై ఉన్న అదనపు బౌన్స్ పెద్ద శాపంగా మారింది. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ల వేగాన్ని, పిచ్ నుంచి ఊహించని విధంగా వస్తున్న బౌన్స్‌ను ఎదుర్కోవడంలో వైభవ్ పొరపాట్లు చేస్తున్నాడు. షార్ట్ పిచ్ బంతులను సరిగ్గా అంచనా వేయలేక చెత్త షాట్లకు యత్నిస్తూ వికెట్ పారేసుకుంటున్నాడు. అయితే ఈ ఇబ్బంది కేవలం వైభవ్‌కు మాత్రమే కాదు, భారత సీనియర్ బ్యాటర్లను సైతం ఇంగ్లాండ్ బౌలర్లు ముప్పతిప్పలు పెడుతున్నారు. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ సైతం ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనల్లో ఘోరంగా విఫలమయ్యాడు. ఈ సిరీస్‌లో శ్రేయాస్ అయ్యర్ మాత్రమే నాలుగు మ్యాచ్‌ల్లో 190 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. అభిషేక్ శర్మ వేగంగా ఆడుతున్నప్పటికీ పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడలేకపోతున్నాడు. ఇషాన్ కిషన్ 4 మ్యాచ్‌ల్లో కేవలం 16.5 సగటుతో 66 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఇప్పటికే భారత జట్టు సిరీస్‌ను కోల్పోయినప్పటికీ, జులై 11న సౌతాంప్టన్ వేదికగా జరిగే చివరి మ్యాచ్‌లో టీమ్ మేనేజ్‌మెంట్ వైభవ్‌కు మరో అవకాశం ఇవ్వాలని భావిస్తోంది.



# ఫ్రాన్స్ సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు

## • 2-0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించిన ఫ్రాన్స్

ఫిఫా వరల్డ్ కప్-2026 సీజన్‌లో ఫ్రాన్స్ జోరు ఏమాత్రం తగ్గడం లేదు. ఫ్రాన్స్ జట్టు మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఉత్కంఠభరితంగా సాగిన నాకౌట్ పోరులో2-0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించింది. ఈ గెలుపుతో సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించాడు. ఈ ఘన విజయంతో ప్రపంచకప్ చరిత్రలో వరుసగా మూడోసారి (2018, 2022, 2026) సెమీఫైనల్‌కు చేరిన జట్టుగా ఫ్రాన్స్ సరికొత్త రికార్డు సృష్టించింది. మ్యాచ్ ఆరంభం నుంచే ఫ్రాన్స్ మైదానంలో దూకుడును ప్రదర్శించింది. బంతిని ఎక్కువసేపు తమ ఆధీనంలో ఉంచుకుంటూ ఆటపై పట్టు సాధించింది. ఈ క్రమంలో గోల్ చేయడానికి 30వ నిమిషంలో ఫ్రాన్స్ ఆశించిన అవకాశం లభించింది. స్టార్ ప్లేయర్ ఎంబాపె మొరాకో డిఫెన్స్‌ను దాటుకుంటూ బాక్స్ లోపలికి దూసుకెళ్లగా, మొరాకో డిఫెండర్ నౌసైర్ మజ్రావోయి అతడిని కిందపడేశాడు. దీనితో రెఫరీ ఫ్రాన్స్‌కు పెనాల్టీని ప్రకటించారు. ఎంబాపె షాట్ కొట్టగా, మొరాకో గోల్‌కీపర్ యాసిన్ బోనో అద్భుతమైన డైవ్‌తో ఎంబాపె కొట్టిన బంతిని చాలా సులువుగా పట్టుకుని ఫ్రాన్స్ సంబరాలను అడ్డుకున్నాడు. ఫస్టాఫ్ ముగిసే సమయానికి ఇరు జట్ల స్కోరు 0-0తో సమంగా నిలిచాయి. సెకండాఫ్‌లో మొరాకో జట్టు వ్యూహాత్మకంగా పుంజుకోవడానికి ప్రయత్నించింది. కానీ, ఫ్రాన్స్ ఆ జట్టును నిలువరించింది. మ్యాచ్ 60వ నిమిషంలో ఫ్రాన్స్ స్టార్ ఆటగాడు ఎంబాపె, బాక్స్ పైభాగం నుంచి బంతిని నెట్ ఫార్ కార్నర్‌లోకి పంపాడు. గోల్‌కీపర్ బోనో ఎంత ప్రయత్నించినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఈ అద్భుతమైన గోల్‌తో ఫ్రాన్స్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొదటి గోల్ వచ్చిన ఉత్సాహంలో ఫ్రాన్స్ మరింత వేగంగా కదిలింది. మొరాకో జట్టు కోలుకునే లోపే ఉస్మాన్ డెంబెలే మ్యాచ్ మైలురాయిని మార్చేశాడు. డూయే అందించిన పాస్‌ను అందుకున్న డెంబెలే బంతిని నెట్ బాట పట్టించాడు. దీంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2-0కు చేరింది. రెండు గోల్స్ వెనుకబడిన మొరాకో మ్యాచ్‌లోకి తిరిగి రావడానికి తమ స్టార్ ఆటగాళ్లు సోఫియాన్ రహిమి, సోఫియాన్ అమ్రబాత్, జకారియా ఎల్ ఊహాదీలను సబ్‌స్టిట్యూట్‌లుగా రంగంలోకి దించింది. కానీ, ఫలితం లేకుండా పోయింది. మ్యాచ్ చివరి పది నిమిషాల్లో మొరాకో గోల్ కోసం సర్వశక్తులూ ఒడ్డింది. చివరి నిమిషాల్లో ఫ్రాన్స్ తరఫున సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మాతెటా,బార్కోలా జోడి మూడో గోల్ కోసం గట్టి ప్రయత్నం చేసింది. కానీ, అది సాధ్యం కాలేదు. దీంతో 2-0తో ఫ్రాన్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో చేసిన గోల్‌తో కెప్టెన్ కిలియన్ ఎంబాపె అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో పలు మైలురాళ్లను అందుకున్నాడు. ఫ్రాన్స్ ఫుట్‌బాల్ చరిత్రలోనే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో నేరుగా 100 గోల్స్‌లో భాగస్వామ్యాన్ని పంచుకున్న మొదటి ఆటగాడిగా ఎంబాపె నిలిచాడు. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఫ్రాన్స్ తరఫున అతను ఇప్పటివరకు వ్యక్తిగతంగా 64 గోల్స్ చేయడమే చేశాడు. అలాగే, 36 గోల్స్ అసిస్ట్‌లు అందించాడు. దీంతో 100 గోల్స్ మైలురాయిని అందుకున్నాడు. 2018, 2022, 2026 ఎడిషన్లన్నింటిలో కలిపి ఎంబాపె ప్రపంచకప్‌లో తన మొత్తం గోల్స్ సంఖ్యను 20కి పెంచుకున్నాడు. వరల్డ్ కప్‌లో అత్యధిక గోల్స్ చేసిన లియోనెల్ మెస్సీ (21 గోల్స్) ఆల్-టైమ్ రికార్డుకు ఎంబాపె కేవలం ఒక్క గోల్ దూరంలో ఉన్నాడు.



# స్మృతి మంధాన 'ట్రిపుల్ సెంచరీ'!




టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో 300 మ్యాచ్‌ల మైలురాయి అందుకున్న అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ ద్వారా 29 ఏళ్ల స్మృతి మంధాన ఈ ఫీట్ సాధించింది. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న 12వ మహిళా క్రికెటర్‌గా గుర్తింపు పొందింది. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు ఈ రికార్డ్ గురించి మాట్లాడుతూ.. స్మృతి మంధాన సంతోషం వ్యక్తం చేసింది. గత రాత్రే తనకు ఈ రికార్డ్ గురించి తెలిసిందని వెల్లడించింది. లార్డ్స్ వేదికగా 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఆడిన విషయాన్ని, ఆ కఠిన టోర్నీ తర్వాత తన భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని గుర్తు చేసుకుంది.'గత రాత్రే నేను 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడబోతున్నాననే విషయం తెలిసింది. ఓ ప్లేయర్‌గా ప్రతీ ఫార్మాట్‌లో ఎన్ని మ్యాచ్‌లు ఆడామనే విషయాన్ని లెక్కించుకోలేం. లార్డ్స్ వేదికగా ఆడిన 2017 ప్రపంచకప్ ఫైనల్ నాకు ఇంకా గుర్తుంది. ఆ ప్రపంచకప్‌లో నేను సరిగ్గా ఆడలేదు. నాకు మళ్లీ టీమిండియా తరఫున ఆడే అవకాశం లభిస్తుందా? అని అప్పుడు అనిపించింది. అలాంటి పరిస్థితుల నుంచి పుంజుకొని ఇప్పుడు లార్డ్స్ మైదానంలో 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడటం కంటే గొప్ప విషయం మరొకటి లేదు. లార్డ్స్ వేదికగానే టీ20 ప్రపంచకప్ సెమీస్ చేరే అవకాశం మాకులభించింది. కానీ ఆ అవకాశాన్ని మేం సద్వినియోగం చేసుకోలేకపోయాం. కానీ ఇది క్రికెట్. ముందుకు సాగాల్సిందే.

# కొత్త కథనంతో వచ్చిన లెనిన్


## అఖిల్ నటనా తీరు అద్భుతం




టైటిల్ ప్రకటించిన నాటి నుంచీ అఖిల్ 'లెనిన్' సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. అఖిల్ రగ్గడ్ గెటప్, కథా నేపథ్యం, ప్రచార చిత్రాలు, విడుదలైన పాటలు.. ఇవన్నీ సినిమాపై ఆసక్తిని పెంచాయి. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మాతలు కావడంతో కచ్చితంగా సినిమా బావుంటుందని ఆడియన్స్ ఫిక్సయిపోయారు. అఖిల్ కెరీర్‌లో 'లెనిన్'కి వచ్చినంత హైప్ మరే సినిమాకూ రాలేదన్నది నిజం. ఎట్టకేలకు ఈ శుక్రవారం 'లెనిన్'గా అఖిల్ థియేటర్లలోకి అడుగపెట్టాడు. ఇది రాయలసీమలోని రామాపురం అనే గ్రామం పగలకు, ప్రతీకారాలకు దూరంగా ఉంటుంది. రక్తం ఆ నేలను అప్పటివరకూ తాకలేదు. ఆ ఊరిలో సంప్రదాయ జాతర జరుగుతుండగా, ఓ పదేళ్ల పిల్లాడు ఆ ప్రాంతంలోకి అడుపెట్టాడు. అ పిల్లాడి పేరు 'లెనిన్'. అమ్మానాన్న లేని అనాథ అయిన లెనిన్‌ని ఆ ఊరి పెద్దావిడ(ఈశ్వరీరావు) అక్కున చేర్చుకుంది. ఆమె కొడుకైన వసంత్(ప్రమోద్ పంజు)తో లెనిన్‌కి బలమైన స్నేహబంధం ఏర్పడింది. వసంత్‌తో పాటు లెనిన్ కూడా ఆ ఇంట్లోనే పెరిగి పెద్దయ్యాడు.. కట్ చేస్తే.. కొన్నేళ్ల తర్వాత లెనిన్ జైలు నుంచి విడుదలయ్యాడు. ఆ ఊరిలోకి అడుగుపెట్టి ఆ ఊరి జనాలైన వందమందిని నరికి చంపాడు. చివరకు తన ప్రాణస్నేహితుడైన వసంత్‌ని కూడా అతి దారుణంగా పొడిచి చంపాడు. అసలు లెనిన్ జైలుకి ఎందుకెళ్లాడు? రక్తం రుచే తెలియని ఆ నేలపై రక్తపాతం ఎందుకు సృష్టించాడు? ప్రాణ స్నేహితుడైన వసంత్ ప్రాణాన్ని ఎందుకు బలి తీసుకున్నాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.పరువు, ప్రేమ, స్నేహం, నమ్మకద్రోహం నేపథ్యంలో సాగే కథ ఇది. కథకుడు, దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి ఈ కథను నడిపించిన తీరు బావుంది. ఇదొక విభిన్నమైన స్క్రీన్‌ప్లే. ప్రథమార్థం ఇదేదో పరువు కోసం ప్రాణాలు తీసే వ్యక్తుల చుట్టూ తిరిగే కథగానే అంతా భావిస్తారు. కానీ సెకండాఫ్‌లో ఈర్ష్య, ద్వేషం, నమ్మకద్రోహం కోణాలు కథలో బహిర్గతమవుతాయి. ఈర్ష్య, ద్వేషం అనేవి పవిత్రమైన స్నేహాన్ని సైతం నిర్వీర్యం చేస్తాయని ఈ కథ ద్వారా మురళీకిశోర్ అబ్బూరి తెలిపారు. అనాథగా ఆ ఊరు వచ్చిన లెనిన్ 'నా' అనుకున్న వారందర్నీ సంపాదించుకున్నానని భ్రమ పడతాడు. తాను ఎప్పటికీ అనాథనేనని తెలుసుకుకోవడంతో కథ ముగుస్తుంది. స్నేహానికీ, ప్రేమకీ లొంగిపోయే లెనిన్ నమ్మకద్రోహానికి బలైపోయాడు. అదే ఈ సినిమా కథ. చాలా సీరియస్ సబ్జెక్ట్ ఇది. క్షణక్షణానికి మారుతున్న వ్యక్తులు మనస్తత్వాలను ఈ సినిమాలో చూడొచ్చు. మంచి వాళ్లుగా కనిపిస్తున్న మేకవన్నె పులుల మధ్య జీవితాన్ని సాగించి, సర్వం కోల్పోయిన లెనిన్‌ని ఈ సినిమాలో చూడొచ్చు. ప్రథమార్థం చివరి ఇరవై నిమిషాల్లో సినిమాలోని అసలు కథ మొదలైంది. కథలోకి వెళ్లడం ఆలస్యం కావడం వల్ల కథనం నిదానించినట్టు అనిపిస్తుంది. ద్వితీయార్థం ఆద్యంతం ఊహించని మలుపులతో ఆసక్తికరంగా సినిమా సాగింది. మొత్తంగా దర్శకుడు మురళీకిశోర్ వైవిధ్యమైన కథనంతో ఈ కథను నడిపించి సినిమాను నిలబెట్టారు.ఇక 'లెనిన్'గా కొత్త అఖిల్‌ని ఈ సినిమాలో చూస్తారు. ఇప్పటివరకూ ఆయన చేసిన సినిమాలన్నీ ఒకెత్తూ, 'లెనిన్' ఒకెత్తు. అమాయకత్వం, మంచి తనం, మూర్ఖత్వం కలగలిసిన ఈ పాత్రలో అఖిల్ జీవించాడనే చెప్పాలి. అతనిలోని పరిపూర్ణమైన నటుడ్ని 'లెనిన్'లో చూడొచ్చు. ముఖ్యంగా ద్వితీయార్థంలో అఖిల్ అద్భుతంగా నటించాడు. అతని కెరీర్‌లో బెస్ట్ పెర్ఫార్మెన్స్‌గా 'లెనిన్'ని చెప్పొచ్చు. ఇక భాగ్యశ్రీబోర్సే తనదైన అందచందాలతోపాటు చక్కటి అభినయంతో కూడా ఆకట్టుకున్నది. ఈ సినిమాలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన వసంత్‌గా నటించిన ప్రమోద్ పంజు గురించి. తనది ఇందులో మేకవన్నె పులి లాంటిపాత్ర. మంచివాడిగా కనిపిస్తూ ఉన్నట్టుండి దుర్మార్గుడిగా ఎస్టాబ్లిష్ అయ్యే పాత్ర అది. ఆ పాత్రలో తన నిజంగా అదరహో అనిపించాడు. ఈ సినిమాతో అతనికి మంచి పేరు రావడం ఖాయం. ఇక శివాజీ, ఈశ్వరీరావు, రాంకీ.. ఇలా అంతా పరిధిమేర పాత్రలకు న్యాయంచేశారు.

# షూటింగ్‌ల ఒత్తిడి నుంచి రెస్ట్

## యూరప్ టూర్ వెళ్లనున్న ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్', హను రాఘవపూడి డైరెక్షన్‌లో వస్తున్న 'ఫౌజీ' చిత్రాలతో పాటు బ్లాక్‌బస్టర్ హిట్స్ 'సలార్', 'కల్కి 2898 ' సీక్వెల్స్ కూడా ఆయన చేతిలో ఉన్నాయి. అయితే.. బ్యాక్ టు బ్యాక్ షూటింగ్‌లతో తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్, త్వరలోనే కాస్త బ్రేక్ తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ హైదరాబాద్‌లో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హీరో ప్రభాస్ మరియు హీరోయిన్ త్రిప్తి డిమ్రి పై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. ఇక స్పిరిట్ లేటెస్ట్ షెడ్యూల్ పూర్తయిన వెంటనే ప్రభాస్ ఒక చిన్న విరామం తీసుకోనున్నారు. సుమారు పదిరోజుల పాటు వెకేషన్ కోసం ఆయన యూరప్ వెళ్లనున్నట్లు సమాచారం. యూరప్ టూర్ ముగించుకుని తిరిగొచ్చిన తర్వాత, ప్రభాస్ తన పూర్తి ఫోకస్‌ను 'ఫౌజీ' సినిమాపై పెట్టనున్నట్టుగా తెలుస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడిక్ లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంతో ఇమాన్వి హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకోగా.. బ్యాలెన్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసే ఎ÷-లానింగ్‌లో ఉన్నాడు డార్లింగ్. ఆ తర్వాత స్పిరిట్ పూర్తి చేసి.. కల్కి 2 సెట్స్‌లో జాయిన్ అవనున్నాడు. ఇక ఆ తర్వాత సలార్ 2 సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రస్తుతానికి ప్రభాస్ ఈ భారీ లైనప్‌తో బిజీగా ఉన్నాడు. అందుకే.. ఒక స్మాల్ బ్రేక్ తీసుకుంటున్నాడని చెప్పొచ్చు.

# కాజల్ మ్యాజిక్.. సింపుల్ లుక్‌కే సూపర్



టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ గ్లామర్ పరంగానే కాకుండా, నటిగానూ సెకండ్ ఇన్నింగ్స్‌లో దూసుకుపోతోంది. తాజాగా ఈ బ్యూటీ ఐవరీ వైట్ కలర్ స్మాక్డ్ గౌనులో దిగిన క్లాసిక్ ఫోటోషూట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఎంతో సింపుల్‌గా, అంతే ఈ లుక్‌లో కాజల్ అగర్వాల్ చాలా గ్రేస్‌ఫుల్‌గా కనిపించింది. తన స్మైల్‌తో మరింత ఆకట్టుకుంది. తల్లి అయిన తర్వాత సినిమాలు ఎంపిక చేసుకునే విషయంలో మరింత బాధ్యతగా ఉంటున్నానని ఆమె తాజాగా చెప్పింది.ఆ విశేషాలు చూద్దాం..
దేవకన్యలా మెరిసిన చందమామ: ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ 'ప్లీట్స్ బై అరుణి' డిజైన్ చేసిన యాంకెల్ లెంత్ వైట్ డ్రెస్‌లో కాజల్ అగర్వాల్ ఎంతో అందంగా కనిపించింది. సెలబ్రిటీ స్టైలిస్ట్ అర్చన మెహతా ఈ లుక్‌ను చాలా రాయల్‌గా ప్లాన్ చేశారు. ఇక ఒక చేతిని తల వెనుకకు పెట్టుకుని, పెదవులపై చిన్న నవ్వుతో కాజల్ ఇచ్చిన పోజులు వింటేజ్ క్లాస్ లుక్‌ను గుర్తుచేస్తున్నాయి. మినిమల్ మేకప్, సింపుల్ ఇయర్ రింగ్స్ ఆమె అందాన్ని మరింత పెంచాయి.'ది ఇండియా స్టోరీ'తో కిచెన్‌నే మార్చేసింది: జూలై 24న రిలీజ్ కాబోతున్న 'ది ఇండియా స్టోరీ' సినిమాలో కాజల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో నటించింది. కల్తీ ఆహారం, పెస్టిసైడ్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా కోసం చేసిన రీసెర్చ్ తనను షాక్‌కు గురిచేసిందని కాజల్ చెప్పింది. ఇక ఈ సినిమా కథ విన్నాక, తన కొడుకు ఆరోగ్యం కోసం తన సొంత వంటగదిలోని వస్తువులనే మార్చేశానని, మంచి కంటెంట్ ఉన్నందుకే ఈ సినిమా చేశానని వెల్లడించింది.కాజల్ తన కొడుకు నీల్ గురించి చెప్తూ ఆసక్తికరమైన విషయాలు పంచుకుంది. తన కొడుక్కి రామాయణం అంటే పిచ్చని, వాడికి రావణుడంటే ఇష్టమని, అందుకే తను మండోదరి పాత్ర చేస్తున్నట్లు చెప్పగానే వాడు ఎంతో ఖుషీ అయ్యాడని మురిసిపోయింది. ఇక థియేటర్లలో తన కొడుకు చూడబోయే మొదటి సినిమా ఇదేనని కాజల్ ఎమోషనల్ అయ్యింది.మగధీర, డార్లింగ్, లాంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలతో సౌత్ ఇండస్ట్రీని ఏలిన కాజల్.. పెళ్లయ్యాక కూడా తన క్రేజ్ తగ్గలేదని నిరూపిస్తోంది. కేవలం కమర్షియల్ హంగుల కోసమే కాకుండా, తన కొడుకు గర్వపడేలా కంటెంట్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటానని స్పష్టం చేసింది

# వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'

## రిలీజ్ డేట్ వచ్చేసింది!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా, దర్శకుడు మేర్లపాక గాంధీ రూపొందిస్తున్న హారర్ కామెడీ చిత్రం 'కొరియన్ కనకరాజు'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని 2026 ఆగస్ట్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు వరుణ్ తేజ్ తన ఎక్స్ ఖాతాలో కొత్త పోస్టర్‌ను పంచుకుంటూ, "2026.. ఆగస్ట్ 7... ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ" అని పేర్కొన్నారు.భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా... భారత్, కొరియా నేపథ్యంలో సాగే కథతో విభిన్నమైన హారర్ కామెడీగా ప్రేక్షకులను అలరించనుంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ మునుపెన్నడూ చూడని వినూత్నమైన పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే మార్చి నెలలో కొరియాలో వరుణ్ తేజ్, రితికా నాయక్, సత్యలపై కీలక సన్నివేశాలు, పాటలను చిత్రీకరించి చివరి షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఏప్రిల్‌లో విడుదలైన 'కమ్సహమ్నిదా' పాటకు మంచి స్పందన లభించింది.వరుణ్ తేజ్ పుట్టినరోజున విడుదలైన టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. గ్లింప్స్ ప్రకారం.. కనకరాజు అనే వ్యక్తి కోసం కొరియన్ పోలీసులు ఓ ఇండియన్ ఫొటోగ్రాఫర్‌ను చిత్రహింసలకు గురిచేస్తారు. ఇంతలో, ఓ పౌర్ణమి రాత్రి తన దేహంపై ఆత్మ ఆవహించిన కనకరాజు (వరుణ్ తేజ్) పోలీస్ స్టేషన్‌లోకి ప్రవేశించి, సమురాయ్ కత్తితో పోలీసులను అంతం చేస్తాడు. ఈ ఘటన చూసిన ఫొటోగ్రాఫర్, "ఈ కనకరాజు మన కనకరాజు కాదు" అనడంతో కథపై ఉత్కంఠ పెరిగింది.ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీ, సత్య జి ఎడిటింగ్ బాధ్యతలు

# రోషన్ కనకాల కొత్త మూవీ ప్రారంభం




టాలీవుడ్ యువ నటుడు రోషన్ కనకాల కథానాయకుడిగా ఓ వినూత్నమైన భారీ ప్రాజెక్ట్ అధికారికంగా పట్టాలెక్కింది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా, సరికొత్త సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. వైవిధ్యభరితమైన కథలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట అయిన ప్రముఖ దర్శకుడు వి.ఐ. ఆనంద్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి కథ, స్క్రీన్‌ప్లే అందించడమే కాకుండా, స్వయంగా సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. ఈ చిత్రంతో విజయ్ కె. కమిశెట్టి దర్శకుడిగా టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నారు. సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ, ప్రేమ, వినోదం వంటి అన్ని రకాల వాణిజ్య అంశాలను కలగలిపి ప్రేక్షకులను ఒక సరికొత్త ఊహాజనిత ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ కథను సిద్ధం చేశారు.ఈ చిత్రంలో రోషన్ కనకాల సరసన గహాజీ కథానాయికగా నటిస్తోంది. ఇక అత్యంత వైభవంగా జరిగిన ఈ ముహూర్తపు వేడుకకు టాలీవుడ్ ప్రముఖులు హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలియజేశారు. యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టగా, టాలీవుడ్ టాప్ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేసి చిత్ర బృందాన్ని ఆశీర్వదించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ ప్రస్తుతం సస్పెన్స్‌గా ఉంచారు, త్వరలోనే టైటిల్ మరియు పూర్తి నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. అన్ని హంగులు అద్దుకుని త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ను జరుపుకోనుంది.

# శ్రీ శ్రీ.. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే కొత్త చిత్రానికి టైటిల్ ఫిక్స్




యూత్ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉన్న హీరో దుల్కర్ సల్మాన్, స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే జంటగా నటిస్తున్న కొత్త సినిమాకు టైటిల్ ఖరారైంది. ఇప్పటివరకు ణు41గా పిలుస్తున్న ఈ చిత్రానికి "శ్రీ శ్రీ" అనే పేరును ఖరారు చేస్తూ చిత్రబృందం అధికారికంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

కాలేజీ నేపథ్యంలో రూపొందించిన ఈ ఫస్ట్ లుక్‌లో దుల్కర్, పూజా హెగ్డే ఎంతో తాజాగా, రొమాంటిక్‌గా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. "ప్రేమ మళ్లీ చిగురిస్తుంది" (రాశీజవ ఔఅశ్రీశ్రీ రాజుఝతీఎ౼ూస్త్రుఙఅఆ) అనే ట్యాగ్‌లైన్‌ను పోస్టర్‌పై జోడించడంతో, ఇది ఒక ఆహ్లాదకరమైన ప్రేమకథా చిత్రంగా ఉండబోతోందని స్పష్టమవుతోంది.రవి నేలకూడిటి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సుధాకర్ చెరుకూరి తన ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై 10వ చిత్రంగా దీన్ని నిర్మిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే తొలిసారి జతకడుతున్న ఈ సినిమాలో దీక్షిత్ శెట్టి, జగపతి బాబు, రమ్యకృష్ణ వంటి వారు కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. గతంలో ఈ సినిమా షూటింగ్ స్టిల్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించగా, ఇప్పుడు విడుదలైన టైటిల్, ఫస్ట్ లుక్ అంచనాలను మరింత పెంచాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613